నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,10 డిసెంబర్ 2024

ఘనంగా డాక్టర్ ఐరిన్ లీజర్ జన్మదిన వేడుకలు

- ఉచిత మేగా మెడికల్ క్యాంపు

అంబాజీపేట,మేజర్న్యూస్ : అంబాజీపేటలో డాక్టర్ ఐరిన్ లీజర్ స్థాపించిన మిసమ్మ ఆసుపత్రి స్త్రీల ఆసుపత్రి పేరుతో పిలవడి తక్కువ ఫీజులతో ఎంతోమంది నిరుపేదలకు వైద్య సేవలు అందించారని పలువురు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఆసుపత్రి వ్యవస్థాపకురాలు పెద్దమ్మగా పిలవబడే డాక్టర్ ఐరిన్ లీజర్ అమ్మ 98వ జన్మదినం సందర్భంగా స్త్రీల ఆసుపత్రి సూపరిండెంట్ అవార్డ్ రాజు, మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావుల ఆధ్వర్యంలో ఉచిత మెగా ఉచిత మెడికల్ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎమ్పిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విదేశాలనుండి కోనసీమ ప్రాంతవాసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో స్త్రీల ఆసుపత్రిని నెలకొల్పి ఈ ప్రాంత వాసులందరికి మెరుగైన వైద్యసేవలు అందించి అందరి హృదయాలలో నిలిచారని అన్నారు. గ్రామ సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ పేదలకు తక్కువ ఫీజులతో వైద్యం అందించారని,అలాగే ఎంతో మందికి స్త్రీలకు సంబందించిన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చారని, వారు చేసిన సేవలు మరువరానివని ఈ సందర్భంగా ఆమెను స్మరించుకోవాలని అన్నారు. అనంతరం జన్మదిన కేక్ ను కట్ చేసి అందరి అందచేసారు. ఈ మెడికల్ క్యాంపులో 195 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేసామని ఆసుపత్రి సూపరిండెంట్ అవార్డ్రాజు తెలిపారు.ఈ సందర్భంగా సూపరిండెంట్, డాక్టర్స్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణపతి వీరరాఘవులు, కొర్లపాటి గోపి, కొర్లపాటి కోటబాబు, స్త్రీల ఆసుపత్రి సిబ్బంది, మేడిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ద్వారంపూడి అవినీతే... పదివేలమంది కార్మికులను రోడ్డున పడేసింది

టిడిపి నగర అధ్యక్షుడు వీరు,రమేష్‌లు ఆరోపణ

కాకినాడ,మేజర్న్యూస్:బియ్యం,మాదకద్రవ్యాలు డ్రగ్స్ అక్రమరవాణాకు కాకినాడ పోర్టును అడ్డాగా మార్చడంతో నేడు పోర్టుపై ఆధారపడిన 10వేల కార్మికులను రోడ్డును పడే స్థితికి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తీసుకువచ్చారని, కోమరిగిరి లేఅవుట్‌లో పేదల ఇళ్ల పట్టాల పంపిణీలో పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అవినీతికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ సిటీ అధ్యక్షుడు వీరు, తుమ్మల రమేష్ ఆరోపించారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా మల్లిపూడి వీరు మాట్లాడుతూ ఎగుమతి దిగుమతుల్లో ప్రథమ స్థానంలో ఉండి మంచి గుర్తింపు పొందిన కాకినాడ పోర్టుని గత ఐదేళ్ల వైసిపి పాలనలో ద్వారంపూడి అక్రమ సంపాదన కోసం బియ్యం, మాదకద్రవ్యాలు డ్రగ్స్ అక్రమరవాణాకు అడ్డాగా మార్చేయడంతో నేడు కాకినాడ పోర్టుపై ఆధారపడిన 10 వేల కార్మికులు రోడ్డును పడే స్థితికి తీసుకు వచ్చిడాని, కొండబాబు చేసిన అవినీతిపై పవన్ కళ్యాణ్‌కి ఫిర్యాదు చేస్తానని ప్రెస్ మీట్ లో మాట్లాడడని ద్వారంపూడి చేసిన అవినీతిని కూకట్ వేలుతో ప్రకలించి కాకినాడ నుండి ద్వారంపూడిని తరిమి కొడతానని ఆనాడే చంద్రబాబు పవన్ కళ్యాణ్ చెప్పిన విషయం ద్వారంపూడి మరిచిపోయాడ అని, పవన్ కళ్యాణ్ ను అసెంబ్లీ గేటు దాటనివ్వం అని విమర్శించిన ద్వారంపూడి నేడు పవన్ కళ్యాణ్ గుమ్మం తొక్కే అర్హత ద్వారంపూడికి లేదన్న విషయం గ్రహించాలని, అన్ని రోజులు ఒకేలా ఉండమని ద్వారంపూడి చెబుతున్నాడని, అది కరెక్టేనని రేపు చర్లపల్లి జైల్లో ఉంటాడో రాజమండ్రి జైల్లో ఉంటాడో, అండమాన్ జైల్లో ఉంటాడో ఎవరు చెప్పలేరని పేర్కొన్నారు. తుమ్మల రమేష్ మాట్లాడుతూ కొమరిగిరి లేఔట్ కోసం 635 ఎకరాలు పేద ప్రజల ఇల్లు కోసం సేకరించి భూ యజమానించి 20 లక్షల కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి 55 లక్షల రూపాయలు చెప్పున ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా తీసుకోవడం జరిగిందన్నారు. భారీ ఎత్తునస్కామ్ చేయడం జరిగిందని ఆరోపించారు. అంతే కాకుండా కరోనా సమయంలో భూమిని ఫిల్లింగ్ చేసేందుకు మట్టిని అక్రమంగా తరలించి కోట్లాదిరూపాయలు దోపిడీ చేశారన్నారు. టిడిఆర్ బాండ్ వలన జారీలో పెద్ద ఎత్తున చంద్రశేఖర్ రెడ్డి అవినీతికి పాల్పడ్డారన్నారు ప్రజలకు సంబంధించిన టిడిఆర్ బాండ్లు పేరుతో దోచేయడం జరిగిందన్నారు. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చేసిన అవినీతిపై జైలుకి వెళ్లడం ఖాయమని వారు ఆరోపించారు. ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి అవినీతిపై బహిరంగ చర్చికి రావాలని వారు సవాల్ విసేరారు. ఈ సమావేశాల్లో టీడీపీ నాయకులు గదుల సాయిబాబా, తాజుద్దీన్, బచ్చుశేఖర్, చింతలపూడి రవి, బంగారు సత్యనారాయణ, కోడూరు కుమార స్వామి, అమలకంటి బలరాం తదితరు లు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు కడియాల సత్యనారాయణ

రామచంద్రపురం,మేజర్న్యూస్ : టిడిపి పట్టణ అధ్యక్షులు కడియాల రాఘవన్ తండ్రి కడియాల సత్యనారాయణ మాస్టర్మృతికి చింతిస్తూ సోమవారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర పాలిటీ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సత్యనారాయణ మాస్టారు తన ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి పాలు రంగాల్లో సేవ చేసే భాగ్యాన్ని కలగ చేశారని ఆయన సేవలనుకొనియాడారు.

అనంతరం వి.వి.వి.ఎస్.చౌదరి (కూర్మాపురం అబ్బు) మాట్లాడుతూ సత్యనారాయణ మాస్టారు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రామచంద్రపురం జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మరియు పలువురు పట్టణ ప్రముఖులు రాఘవన్‌ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు. అనంతరం వి.వి.వి.ఎస్ .చౌదరి మాట్లాడుతూ సత్యనారాయణ మాస్టారు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రామచంద్రపురం జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మరియు పలువురు పట్టణ ప్రముఖులు రాఘవన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సానుభూతి తెలిపారు.

సామాజిక భద్రతా ఫించన్లు తనిఖీ ప్రారంభం

రంపచోడవరం,మేజర్న్యూస్ : ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ప్రాంతంలో సామాజిక భద్రతా ఫించన్లు తనిఖీ కార్యక్రమం రంపచోడవరం మండలంలో సోమవారం ప్రారంభమైంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్దిదారుల వివరాలు మారేడుమిల్లి ఎంపీడీఓ టి.శ్రీనివాస విశ్వనాధ్ సేకరించారు. రంపచోడవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి అర్హత గల ధృవ పత్రాలు తనిఖీ చేసి ఆన్లైన్ యాప్‌లో వివరాలు నమోదు చేసినట్టు మారేడుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. మొత్తం ఫించన్లు 254 కాగా, పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసినవాటిలో సర్వే చేస్తున్నామని వెల్లడించారు.

పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ రొట్టె మరియు పాలు పంపిణీ

రామచంద్రపురం, మేజర్న్యూస్ : స్థానిక ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ రొట్టె మరియు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో మరియు రామచంద్రపురం నియోజవర్గ జనసేన ఇంచార్జ్ పోలిశెట్టిచంద్రశేఖర్, పోలిశెట్టి శ్రీనివాస్, పట్టణ జనసేన అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, హాస్పిటల్ సూపర్డెంట్ ప్రవీణ్, జేపీసీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిపి ఏమో బక్కి రవీంద్ర, ఎన్‌డిఏ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కూటమి సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం బొమ్మూరుకు చెందిన మత్సటి శివ, సత్యవతి దంపతులు లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

మీడియా వృత్తి ఎంతో ఉన్నతమైంది - యనమదల

కాకినాడ,మేజర్న్యూస్ : మీడియాలో విధి నిర్వహణ చేయడం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవడమే కాక వాటికి అవసరమైన పరిష్కారాలను కూడా సూచించేందుకు వీలు ఉంటుందని సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు యనమదల రాజేష్ అన్నారు. కాకినాడ జిల్లా జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ సిటీ మరియు రూరల్ జర్నలిస్టుల భాగస్వామ్యంతో ఆరవ వన సమారాధన స్థానిక శ్రీధర్ దొర మామిడితోటలో ఘనంగా జరిగింది. అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేష్‌ను ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ ఘనంగా సత్కరించారు. అభినందన సమావేశానికి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మంగ వెంకట శివ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రాజేష్ గత మూడు దశాబ్దాలుగా మీడియా రంగంలో ఎనలేని అనుభవాన్ని సొంతం చేసుకున్నారని చెప్పారు. ఇటువంటి వ్యక్తులను సత్కరించుకోవడం ద్వారా మిడియా కుటుంబ సభ్యులలో ఆనందాన్ని వ్యక్తంచేయడంహర్షనీయమన్నారు.రాజేష్‌ను మాజీ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్సీ టీచర్ అభ్యర్థి పేరా భక్తుల రాజశేఖర్, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున, డిపిఆర్ఓ బాబురావు, చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవికుమార్, యంగ్ మైండ్స్ సంస్థ అధినేత వాకాడ వెంకట రామకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ యాతగిరి పరుశురామ్, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరులు తో పాటు అనేకమంది పాత్రికేయులు రాజేష్ ను అభినందించినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య సన్మానం స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ వృత్తి ద్వారా సమాజానికి ఎంతో సేవ చేయడమే కాక ఈ రంగంలో యువతను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. వన సమారాధన వంటి ఆత్మీయ సమ్మేళనంలో నిర్వహించిన వివిధ పోటీలలో పాత్రికేయులు పాల్గొని అనేక బహుమతులు పొందారు. కార్యక్రమాల్లో వివిధ పాత్రికేయ సంఘాలకు చెందిన సభ్యులతోపాటు చిన్న పత్రికల సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభాకర్ కార్యదర్శి రఘు తోపాటు అనేకమంది పాల్గొన్నారు. ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ విభాగానికి చెందిన సుబ్రహ్మణ్యం కూడా వేడుకల్లో పాల్గొన్నారు.

13 నుండి రెవెన్యూ సదస్సులు

-తహశీల్దార్ సత్యనారాయణ

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : ఈ నెల 13 నుండి జనవరి 8 వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ అల్లు సత్యనారాయణ తెలిపారు. 19 పంచాయతీలోని గ్రామాలకు చెంది ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 వరకు అలానే మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఉత్తర్వులు మేరకుతాసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించు ఈ రెవెన్యూ సదస్సులు డిప్యూటీ తాసిల్దర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, విలేజ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేర్లు గ్రామ సభలకు హాజరవుతారన్నారు.పంచాయతీల పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న రెవెన్యూ సదస్సులకు ప్రతి ఒక్కరు హాజరై తమ సమస్యలు విన్నవించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దర్ సత్యనారాయణ కోరారు. డిసెంబర్ 13న గడువోకుర్తి, దోనెలపాలెం, గొబ్బిలమడుగు, వాతంగి పంచాయతీ పెదరెల్లంగిపాడు, 16న జి కొత్తపల్లి, వంచంగి, లాగరాయి, 17న వోగిపాలెం,వొకుర్తి, కింద్ర పంచాయతీ అనంతగిరి, ముంజువరపాడు, 18న అమీనాబాద్, కరుదేవపాలెం, కొండ లింగంపర్తి, 19న బలిజపాడు, మారేడు బాక, బోణంగిపాలెం, గడువోకుర్తి 20న రేవటి పాలెం, కొమరాపురం, గింజర్తి, సింగంపల్లి, 21న అప్పన్న పాలెం, వనక రాయి,, జడ్డంగి, 23న కింద్ర పంచాయతీ జీలుగుల పాడు, చికిలింత,పెదగ ర్రంగి, 24న శరభవరం, దూసరపాము, 26న ఎర్రంపాడు, బోర్నగూడెం, చెరుకుంపాలెం, 27న దాక రాయి, కొండపల్లి, మర్రిపాలెం, వెలగలపాలెం, 28న కేశవరం, లో దొడ్డి, కింద్ర, దామన్నపాలెం, కిర్రాబు, సూరంపాలెం, 30న జి శరభవరం, ఉర్లాకులపాడు, లబ్బర్తి, నెల్లిమెట్ల, 31న పాకవెల్తి , పూదేడు జనవరి 2న డి మల్లవరం, తంటికొండ, 3న అమ్మిరేకుల, కిమ్మల గడ్డ, 4న ముర్ల వానిపాలెం, వైయేడు, 6న బడద నాంపల్లి, చిన్నరెల్లంగిపాడు, 7న రాజవమ్మంగి, బోయపాడు, బొడ్ల గొంది గ్రామాలలో రెవెన్యూ గ్రామ సదస్సులు జరుగనున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

మున్సిపాలిటీకి వ్యతిరేకంగా జగన్ కాలనీవాసులు నిరసన

-నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించారని కమిషనర్ ఆరోపణ

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : గత వైసిపి తప్రభుత్వ పాలనలో పేదలకు ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో ప్రత్యేకంగా స్థలాలను కొనుగోలు చేసి జగన్ కాలనీ పేరిట పేదలకు ఇల్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కాలనీలో ఇళ్ల స్థలాలను పొందేందుకు కఠినమైన నిబంధనలతో కూడిన మార్గదర్శకాలను ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదలు జాబితాను రూపొందించడం జరిగింది. లబ్ధిదారుడికి సంబంధించిన ప్లాట్ మంజూరు తదితర అంశాలను సీఏ మూవీ నుంచి విడుదల చేశారు. ప్రజలబ్ధిదారుడికి ఒక సెంటు చొప్పున పట్టాలను పంపిణీ చేశారు. గత ఐదేళ్లపాటు గృహ నిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులను వెంబడించి సరిదిగదని ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహం చేశారు. అయితే స్థలం పోని నేను ప్రతి లబ్ధిదారుడు తప్పనిసరిగా ఇల్లు నిర్మించాలి లేకుంటే తమ పట్టా రద్దుచే పడుతుందని అధికారులు బెదిరింపులకు పాల్పడడంతో ప్రభుత్వం అందించే ప్రోత్సాహం కేవలం పునాదికి నిర్మాణానికి మాత్రమే సరిపోయింది. తమ ఇల్లు మరో 10 లక్షల రూపాయలు అవసరం అవుతుంది. పడరాని పాటలు పడి తల తాకట్టు పెట్టిన చందాన అప్పులు తెచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టారు. అయితే వారు నిర్మించుకున్న ఇల్లు సెంటు స్థలంలో కుటుంబ సభ్యుల్లో ఇద్దరికీ మాత్రమే నివాసయోగ్యంగా ఉంది, ఈ నేపథ్యంలో గత్యంతరం లేక మరి కొంత సొమ్మును అప్పుగా తెచ్చి రెండు అంతస్తు స్లాబ్ వేసుకున్నారు. ఈలోగా వైసీపీ ప్రభుత్వం గద్దె దిగి కూటమి ప్రభుత్వం ఏర్పడింది. ఎప్పటి వరకు బాగానే ఉన్నా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ తమ కాలనీని సందర్శించి రెండవ అంతస్తు వేయడానికి పర్మిషన్ ఎవరు ఇచ్చారు అంటూ ప్రశ్నించారు. మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇల్లు నిర్మించాలంటే తప్పనిసరిగా మునిసిపాలిటీ అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పారు. దీనితో అవాక్కైనా కాలనీవాసులు నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, మున్సిపల్ కమిషనర్లకు తమ గోడు వెళ్లబుచ్చి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.దీనిపై నగర పంచాయతీ చైర్పర్సన్ అలగొండ సత్యవతి చలమయ్య స్పందిస్తూ ప్రభుత్వ అధికారులతో చర్చించి కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బంది కలక్కుండా చూసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు - డిఎస్పీ వై.గోవింద రావు

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : గ్రామాల్లో ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఏమాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన చర్యలు తప్పవని కొత్తపేట డి.ఎస్.పి వై.గోవింద రావు అన్నారు. ఇరు వర్గాల మధ్య పేరవరంలో కొట్లాట జరిగిన సందర్భంగా గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు.ఏమైనా సమస్యలు వచ్చినయెడల గ్రామంలో పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు.అనవసరంగా గొడవలు పడి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగకూడదు అన్నారు. కేసులు నమోదు చేస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందని యువకులకు సూచించారు. అలాగే పోలీస్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. పోలీస్ పికెట్ కొన్ని రోజులు పాటు కొనసాగుతుందన్నారు. ఆయన వెంట సీఐ విద్యాసాగర్, ఎస్సై ఎస్.రాము తదితరులు ఉన్నారు.

22న విశాఖలో మధ్వ వివాహ పరిచయ వేదిక



కాకినాడ,మేజర్న్యూస్ : విశాఖపట్టణం శ్రీరాఘవేంద్రస్వామి బృందావన మధ్వ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22న వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు సంఘ కార్యదర్శి చిలుకూరి ముఖ్య ప్రాణారావు తెలిపారు. ఆరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకువివిధ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు వివరించారు. విశాఖపట్నం ఎం.వి.పి.కాలనీలో ఉన్న శివాజీపాలెం పార్క్‌నార్త్ గేటువద్ద ఈవిశేష కార్యక్రమాన్ని నిర్వహణకు ఏర్పాటు చేశామన్నారు. 24 ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్వ సంఘ వనభోజనం, మధ్వ కుటుంబీకుల ఆత్మీయ కలయిక మరియు మధ్వ కుటుంబీకుల వివాహ పరిచయ వేదిక జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనదలచినవారు ఈనెల 20వ తారీకులోపు వారి పేర్లను తెలియపరచవలసిందిగా విజ్ఞప్తిచేశారు.ఏర్పాట్లుకోసం ఈవిధమైన వివరాలను కోరుతున్నామన్నారు. ఇతర వివరాలకు చిలుకూరి ముఖ్య ప్రాణారావు (9010172876),కమిటీసభ్యులు కోటి.వి.నం సింహారావు(9440105108),ఆర్నీ లక్ష్మణరావు (8897546054), దాతంర ఎల్.ఎన్.రావు(సుబ్బు 9494147848), రాచూరి చింతా మణిరావు(9848170290), మారేమండ సీతారామయ్య (94404 14677)లను వివరాలకు సంప్రదించవచ్చన్నారు.

14న డా.ఉమర్ అలీషా ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలు

కాకినాడ,మేజర్న్యూస్ : పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠము ఆధ్వర్యంలో ఈనెల 14న గీత జయంతి మహోత్సవ సందర్భంగా పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర ఉన్న శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠ ప్రధాన ఆశ్రమప్రాంగణంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని,డాక్టర్ ఉమర్ ఆలీషా దివ్యఆశీస్సులతో శ్రీ భగవద్గీత అష్టావధానము మరియు కవిపండితులను సత్కారము జరుగుతుం దని పీఠ కన్వీనర్ పేరూరు సూరిబాబు ఒక ప్రకటన తెలిపారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 8గంటల వరకు విశేష కార్యక్రమాలనిర్వహణకు భారీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పీఠ నవమ పీఠాధిపతులు డాక్టర్ ఉమర్అలీషాఅధ్యక్షత వహిస్తారని, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం అష్టావధాని ఎర్రంశెట్టి ఉమామహేశ్వరరావు (తిరుపతి),గురుసహస్రావధాని డాక్టర్ కరిమెళ్ళ వరప్రసాద్ (నరసాపురం) సంచాలకులుగా వ్యవహరిస్తారని ఆయన వివరించారు. అష్టావధానములో పుచ్చకులుగా లింగాల యజ్ఞవలియా శర్మ (శ్లోక దర్శనము), జోసుల కృష్ణబాబు (సంఖ్యా దర్శనము), అష్టావధాని కాకరపర్తి దుర్గాప్రసాద్ (అంత్యాక్షరిగాను), మార్ని జానకిరామ చౌదరి (అఖండ పఠనము), దాయన సురేష్ చంద్ర జీ (విలోమ పఠనము), శతావధాని పోచినపెద్ది సుబ్రహ్మణ్యం (అక్షర దర్శనము), డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ (వ్యస్తాక్షరి), సూరంపూడి వెంకటరమణ (అప్రస్తుత ప్రసంగం) అష్టావధానములో పాల్గొంటారని వివరించారు. సాయంత్రం నాలుగు గంటల నుండి నర్తన ఋషి డాక్టర్ దుర్గాప్రసాద్ (రాజమండ్రి)చే ఆలయ నృత్య ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందని, అందరూ పాల్గొనవలసిందిగా సూరిబాబు విజ్ఞప్తి చేశారు.

బంధనలు మీరితే లైసెన్సు రద్దు

-జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు మాధవి

ఏలేశ్వరం,మేజర్న్యూస్ : జిల్లా వ్యవసాయ అధికారి కాకినాడ వారి ఆదేశాల మేరకు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపులను సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మాధవి, ఏఓ కరుణాకర్ టీమ్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలంలో తనిఖీలు చేశారు.దీనిలో భాగంగా లింగంపర్తి గ్రామంలో ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా కొండ తిమ్మాపురం రోడ్డులో గుల్లింకల శేషగిరికి చెందిన 4-5/1 అను గోడౌన్ నందు లైసెన్స్ లేకుండా వరి విత్తనాలు నిల్వ ఉంచి రైతులకు విక్రయిస్తున్నట్టు గమనించి 17 బస్తాలు (25 కేజీ), విలువ రూ. 20,400/-లను 6A కేసు బుక్‌చేసి సీజ్ చేసినారు. ఈ సందర్భంగా ఎడిఎ. పి.మాధవి మాట్లాడుతూ పురుగులు,ఎరువులు షాపుల నిర్వహణ జాగ్రత్తగా పాటించాలని, ఓ ఫార్మ్ ఇన్ క్లూషన్ లేకుండా ఎరువులు మరియు పిసి ఇన్క్లూషన్ లేకుండా పురుగుల మందులు విక్రయించరాదని, అలా చేస్తే లైసెన్స్ రద్దు చేయబడునని, ఫామ్-ఎన్ స్టాక్ రిజిస్ట్రర్, ఫామ్-ఎమ్ బిల్లు లు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలని, ఎంఆర్పి ధర కన్నా అధిక ధరకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేయబడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐఐఎల్ ల్యాబ్ ఏఓ కరుణాకర్,మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి, విఆర్ఓలు సి.హెచ్. నాగేశ్వరరావు, వై.లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణను పరామర్శించిన మంత్రి దుర్గేష్

పెరవలి,మేజర్న్యూస్ : మల్లేశ్వరం గ్రామంలో తీవ్ర అనారోగ్యం నుండి కోలుకున్న పెరవలి మండలం మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణని డిసెంబర్ 9వతేదీ సోమవారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీశాఖమంత్రి కందులదుర్గేష్ పరామర్శించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ ఆరోగ్య పరిస్థితి వాకబు చేశారు.

థియేటర్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించాలి సబ్ కలెక్టర్ కల్పశ్రీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మల్టీప్లెస్ థియేటర్లు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ అన్నారు. సోమవారం రాజవొమ్మంగిలో నూతనంగా నిర్మించిన మల్టీ ప్లస్ ఏసీ థియేటర్‌ను ఆమె తనిఖీ చేశారు. గతంలో సినిమాలు ప్రదర్శిస్తున్న వెంకటేశ్వర థియేటర్ ను ఏసీ థియేటర్ గా కన్వర్ట్ చేయడంతో థియేటర్ యాజమాన్యం థియేటర్ ను ఏసీ కన్వర్షన్ కు దరఖాస్తు చేసుకోవడంతో సబ్ కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం థియేటర్ నడపాలని ఆమె సూచించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. టాయిలెట్స్, సైకిల్ సెడ్, డ్రింకింగ్ వాటర్ పరిశీలించారు. సబ్ కలెక్టర్ కల్ప శ్రీ వెంట తహసిల్దార్ అల్లు సత్యనారాయణ , రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

వీధి కుక్కలతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

– నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నపం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : గ్రామంలో కుక్కలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రజలు తినిపారవేసిన ఆహార పదార్థాలు తింటూ రహదారులపై విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వీటి సంఖ్య రోజురోజుకి పెరుగుతున్నాయి. జనసంచారంలో తిరుగుతూ వాహనదారులపై దాడి చేస్తున్నాయి. ఎక్కువమంది పిల్లలు మహిళలు, వృద్ధులపై వెంటపడి దాడి చేస్తున్నాయి. వాహనదారు పలు ప్రమాదాల బారినపడి గాయాలపాలైనారు. వీటిపై అధికారుల నియంత్రణ కోరవడడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పెద్దవీధిలో గుంపులు గుంపులగా కుక్కలు జనావాసం మధ్యలో తిరగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురగుచున్నారు. వీటిని నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుకుంటున్నారు.

జెఎన్టీయుకెలో "జనరేషన్ ఏఐ ఫర్ డేటా అనలిటిక్స్"

– ఐదు రోజులపాటు అడ్వాన్స్‌డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కంప్యూటర్ సైన్స్&ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగం మరియు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజస్ సంయుక్త ఆధ్వర్యంలో సెనేట్ హాలు నందు ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు "జనరేషన్ ఏఐ ఫర్ డేటాఅనలిటిక్స్" వారం రోజుల పాటు ఇంజనీరింగ్ విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు, ఇండియన్ సర్వర్స్ సిఇఓ డి.సాయిసతీష్‌లు విచ్చేశారు. అడ్వాన్స్‌డ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు సిఎస్ఈ విభాగాధిపతి ప్రొ.ఎన్.రామకృష్ణయ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తుండగా అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు డా. ఎస్.ఎస్.ఎస్.ఎస్.ఎన్ .ఉషాదేవి, డా. ఎస్.సురేఖ కో–ఆర్డినేటర్‌లుగా వ్యవహరిస్తున్నారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,అటువంటప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకునేందుకు మార్గం సుగమమవుతుందన్నారు.

ప్రపంచంలో ఉత్తమమైన వ్యసనం జ్ఞానాన్ని పెంపొందించు కోవడమేనన్నారు. సరికొత్త ఆలోచనలను స్నేహితులతో చర్చించు కోవడం ద్వారా ఉత్తమమైన ప్రొడక్ట్‌ను రూపొందిం చవచ్చునన్నారు. ప్రపంచ మార్కెట్ అంతా భారత్ వైపే చూస్తోందని, దాన్ని అందిపుచ్చుకునేందుకు వినూత్నఆలోచనలతో ముందుకు రావాలన్నారు.

ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఒక వినూత్న ఆలోచనను ఉత్పత్తిగా తీర్చిదిద్దగలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఇటువంటి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ను సద్వినియోగపర్చుకుని ఏఐ ఆధారిత ఉత్పత్తులను రూపొందించాల న్నారు. ఈకార్యక్రమంలో రీసోర్స్ పర్సన్‌లు, అధ్యాపకులు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

163 అంగన్‌వాడీ కేంద్రాలకు త్రాగునీటి సౌకర్యం

– ఆర్‌డబ్లూఎస్ డిఇ ఎం.ఎస్.స్వామి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : గ్రామీణ నీటి సరఫరా శాఖ (ఆర్‌డబ్లూఎస్) ద్వారా పెద్దాపురం డివిజన్ పరిధిలోని 5 మండలాలలో 163అంగన్‌వాడీ కేంద్రాలకు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్‌డబ్లూఎస్ డిఇ ఎం.ఎస్. స్వామి తెలిపారు. ఈసందర్భంగా ఆయన తెలుపుతూ ఒక్కొక కేంద్రానికి ట్యాంక్‌లు, త్రాగునీటి పైపులైన్‌లకు రూ.53వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. వీటిలో జగ్గంపేట మండలంలో 29 కేంద్రాలు, గండేపల్లి మండలంలో 22 కేంద్రాలు, పెద్దాపురం మండలంలో 47 కేంద్రాలు, కిర్లంపూడి మండలంలో 49 కేంద్రాలు, సామర్లకోట మండలంలో 16 కేంద్రాలుకు ఈ నిధులు విడుదల చేసినట్లు డిఇ స్వామి పేర్కొన్నారు. అలాగే వీటిలో 144 కేంద్రాలులో ఈ పనులు పూర్తి చేయడం జరిగిందని, 19 కేంద్రాలలో ఈ పనులు వివిధ దశలలో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని డిఇ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఇలు అప్పలరాజు, శ్రీరామ్, సుభాషిణి, రామ్‌జీ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలపై కదం తొక్కిన సిపిఐ

– అదానీ గ్రూప్ అవినీతిపై పార్లమెంటరీ కమిటీ వేయాలి
– సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు

రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ : ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని అదానీ గ్రూప్ చెందిన అవినీతిపై పార్లమెంటరీ సంయుక్త పార్లమెంటరీ కమిటీ విచారణ జరగాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ వద్ద పెద్ద ఎత్తున నిరుపేదలందరూ విచ్చేసి కదం తొక్కారు. అనంతరం అక్కడి నుండి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి ప్రదర్శనగా చేరుకున్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు రాజమండ్రిలో అన్ని వార్డులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని కానీ లబ్ధిదారులు ఎవరికి ఇళ్ల స్థలాలు చూపించలేదని ఆయన విమర్శించారు అధికారంలోకి వచ్చేముందు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చిందని ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనేదరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. మేము ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం విచారణ చేసి వారందరికీ సంక్రాంతి లోగా పట్టాలు మంజూరు చేస్తే లబ్ధిదారులు ముఖంలో చిరునవ్వు ఉంటుందని దీనిమీద రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే రూరల్ ఎమ్మెల్యే స్పందించి లబ్ధిదారులకి న్యాయం చేయాలని మధు కోరారు. మోడీ అధికారంలోకి రాకముందు ఆదాన్ని ఎవరో భారతదేశ ప్రజలకు తెలియదని మోడీ పాలనలో అక్రమ వ్యాపార చేశారని ఈ సామ్రాజ్యం విదేశాలకు కూడా ఆయన అన్నారు దేశంలో ఉన్న సహజ వనరులను దోచుకోవడానికి అదానీ ముందు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి , జట్ల సంఘము అధ్యక్షులు కె రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు సీపీఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఎస్ నౌరోజీ, లావణ్య, కె శ్రీనువాస్, టీ నాగేశ్వరావు, జట్ల సంఘము నాయకులు అప్పల నాయుడు, దేముడు బాబు వెంకటరావు సీపీఐ నాయకులు రామరాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక జెఎన్‌ఎం మున్సిపల్ హైస్కూల్ నందు పెద్దాపురం ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం సిఐ క్రాంతికుమార్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల పాత్ర, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎస్సై మౌనిక మాట్లాడుతూ పాఠశాల లోపల, బయట ఏ సమస్య ఎదరు రైనా వెంటనే తల్లితండ్రులకుగాని, పోలీసులకుగాని, 100కు తెలియజేయాలని, ఆమె సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్ మాయలో పడి, ప్రలోభాలకు గురి అవ్వకూడదని, ఎస్సై సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు నూకరాజు, ఉపాధ్యాయులు విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల సొమ్ము యానిమేటర్ స్వాహా

అంబాజీపేట, మేజర్‌న్యూస్ : డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించే విషయంలో యానిమేటర్ తమ సొమ్ములు రూ.2 లక్షలు స్వాహా చేసిందని తహశీల్దార్ కు డ్వాక్రా మహిళలు ఫిర్యాదు చేసారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం మండలంలోని గంగలకుర్రుకు చెందిన దీవెన మహిళా శక్తి సంఘం స్థానిక యూనియన్ బ్యాంకు నుండి రుణం తీసుకొని చెల్లించేవారు. అయితే యానిమేటర్ గౌరి, తమ వద్ద నుండి ఋణమొత్తాన్ని తాను చెల్లిస్తానని నమ్మబలికి రూ.2 లక్షల వరకు తీసుకొని బ్యాంకుకు చెల్లించకుండా స్వాహా చేసి వెళ్లిపోయిందని మహిళలు తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి ఎ.పి.ఎం. గంగాధర్‌కు చెప్పినా ఫలితం లేదని మహిళలు వాపోయారు. ఈ విషయంలో తగు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డ్వాక్రా మహిళలు కోసూరి దుర్గ, కె.గంగాభవాని కోరుతున్నారు.

సమ్మె బాట పట్టిన మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : తమ డిమాండ్ల సాధనకై సోమవారం నుండి సమ్మె బాట పడుతున్నామని ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు సుంకర నాగేశ్వరరావు, రమణ, వాకాడ భాస్కర్, ప్రశాంత్, ఆకుల రామకృష్ణ, సోని, షర్మిళ, సత్తిరాజు, శివకోటి సాయి, గుడిసి నాగేశ్వరరావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం నుండి సమ్మె చేస్తున్నామన్నారు. టెక్నికల్, నాన్ టెక్నికల్‌కు జీతం రూ.29,200 నుండి రూ.24,200 ఇవ్వాలని, 15 సం.లు పైబడిన కార్మికులను క్రమబద్ధీక రించాలని, 55 ఆదివారాలు, 17 దేశ, జాతీయ, రాష్ట్ర పండుగల 72 రోజులను సెలవులగానైనా ప్రకటించాలని, లేదా వేతనదారులుగా ప్రకటించాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు రూ.10 లక్షల రూపాయలు, అలాగే అంగవైకల్యం పొందినవార్కి రూ.5 లక్షలు ఇస్తూ, కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, సీనియార్టి ప్రాతిపదికన జీతాలు చెల్లించాలని, హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలని, కార్మికులము కాబట్టి మాకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని వంటి డిమాండ్లతో సమ్మె బాట పట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ ఇంజనీరింగ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని 18 ఇసుక బోట్స్ సీజ్

– ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది
– క్రిమినల్ కేసులు నమోదుకు చర్యలు
– జేసి చిన్న రాముడు

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : రాజమహేంద్రవరం ధోబి ఘాట్ వద్ద 8 బొట్స్, కొవ్వూరు వైపు ఏలినమ్మ ఘాట్ వద్ద 10 బొట్స్ ద్వారా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న బోట్స్‌ను సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మొత్తం 18 బోట్స్ ను సీజ్ చేయడం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు – రైలు కం రోడ్డు, గ్రామన్ బ్రిడ్జి సమీపంలో ఇసుకను తీయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ... కొందరు బోట్స్ మెన్ సొసైటీ వారు వారికి కేటాయించిన ప్రదేశాల్లో ఎక్కువుగా నీరు ఉందని సాకు చెబుతూ.. నిబంధనలకు విరుద్ధంగా రోడ్ కం రైలు బ్రిడ్జి, గ్రామన్ బ్రిడ్జి సమీపంలో అక్రమంగా ఇసుక తీసి తరలిస్తున్న 18 బోట్స్‌ను సీజన్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న బోట్స్ మెన్ సొసైటీ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

పెద్దాపురం మండలంలో నేటి నుండి రెవెన్యూ సదస్సులు

– తహశీల్దార్ – వెంకటలక్ష్మీ

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో ఈ నెల 10వ తేది నుండి డిశంబర్ 27వ తేది వరకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు పెద్దాపురం మండలంలోని గ్రామ పంచాయతీల సచివాలయాలల్లో, పట్టణంలో సచివాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ పేర్కొన్నారు. దీనిలో భాగంగా 10వ తేదిన గోరింట (ఉదయం 9 నుండి 2 గంటల వరకు), వడ్లమూరు(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 11వ తేదిన పులిమేరు(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), దివిలి(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 12న చదలాడ(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), చంద్రమాంపల్లి (మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 13న తిరుపతి(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), తాటిపరి(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 17న ఉలిమేశ్వరం(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), జె.తిమ్మాపురం(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 18న కట్టమూరు(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), మర్లావ(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 19న కాండ్రకోట(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), సిరివాడ(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 20న గుడివాడ(ఉదయం 9నుండి 2 గంటల వరకు), ఆర్.బి.పట్నం(మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటలవరకు), 21న వాలుతిమ్మాపురం(ఉదయం 9నుండి 2 గంటల వరకు), సిబిదేవం(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 24న ఆనూరు(ఉదయం 9 నుండి 2 గంటల వరకు), జి.రాగంపేట(మధ్యాహ్నం 2గంటల నుండి 5 గంటల వరకు), 27న పెద్దాపురం పట్టణం లలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ పేర్కొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, వీఆర్వోలు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. కావున మండలంలోని ప్రజలు ఈ రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.

ఎమ్మెల్సీ బొర్ర గోపి విజయం నిజాయితీకి సూచిక

– యుటిఎఫ్ మండల అధ్యక్షులు హరిబాబు

రౌతులపూడి,మేజర్‌న్యూస్ : సోమవారం జరిగిన టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో బొర్రా గోపి విజయం నిజాయితీకి ఐక్యతకు సూచిక అని మండల యూటీఎఫ్ అధ్యక్షుడు హరిబాబు అన్నారు. యుటీఫ్, ఎఫిటిప్, కాంట్రాక్టు అధ్యాపకులు మరియు ప్రజా సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపి మూర్తి విజయం సాధించడం జరిగిందని యుటిఎఫ్ మండల అధ్యక్షులు హరిబాబు హర్షం వ్యక్తం చేశారు. 3906 మెజారిటీ తో ఘనవిజయం సాధించారన్నారు.

విజయం అనంతరం కాకినాడ జెఎన్‌టియు నుంచి యుటిఫ్ హోమ్ వరకు నిర్వహించిన ర్యాలీలో మండల అధ్యక్షుడు హరిబాబు, జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో వరుసగా 3వ సారి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలలో పిడిఎఫ్ అభ్యర్థి విజయం సాధించారని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు తోనే ఘనవిజయం సాధించటానికి కారకులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు,కార్యకర్తలకు అభిమానులకు అందరికీ కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

పెద్దపులి సంచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కాకినాడ,మేజర్‌న్యూస్ : అటవీ సమీప ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు పెద్దపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని కాకినాడ జిల్లా అటవిశాఖాధికారి ప్రకటనలో హెచ్చరించారు. ఈ నెల 7న బాపన్నదార గ్రామస్తుడు సాయంత్రం సమయములో గ్రామానికి సమీపంలో అడవి బందువు ఒక మగదూడను చంపి తిన్నట్లుగా ఈ కార్యాలయమునకు సెల్‌ఫోన్ ద్వారా తెలియజేసియున్నారు. డి.రవిన్ద్రనాథ్ రెడ్డి, జిల్లా అటవి శాఖాధికారి, కాకినాడ డివిజన్, కాకినాడ వారి ఆదేశాల ప్రకారము ఏలేశ్వరం ఫారెస్టు రెంజ్ ఆఫీసరు కె.దుర్గారాంప్రసాద్, డిప్యూట్ రెంజ్ ఆఫీసరు యమ్. జాన్సన్, ఏలేశ్వరం అటవీ సెక్షన్ నిబ్బంది కలిసి అదే రోజు రాత్రి సమయంలో సదరు ప్రాంతానికి చేరుకొని దూడను చంపిన ప్రదేశము చుట్టూ 4 ట్రాప్ కెమెరాలు అమర్చియున్నారు. అటవి సిబ్బంది 8,9 తేదీల్లో ట్రాప్ కెమెరాలను పరిశీలించగా ఎటువంటి పులి ఫోటోలు రికార్డు అయివుండలేదు. తదుపరి సదరు ప్రాంతములో అనుమానిత జంతువు యొక్క పాద ముద్రలు సేకరించి, నిపుణులతో పరీక్షించగా పాదముద్రల పరిమాణాన్ని బట్టి అవి పెద్దపులి యొక్క పాద ముద్రలుగా నిర్ధారణ అయినది. గత వారంరోజులుగా రాజవొమ్మంగి క్షేత్ర పరిధిలో సంచరిస్తూ ఇటువైపున ఏలేశ్వరం క్షేత్ర పరిధిలోనికి వచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. సంఘటనా ప్రాంతానికి చేరుకొనుటకు సరైన మార్గము లేనప్పటికి అటవి సిబ్బంది అతి కష్టము మీద సంఘటన ప్రాంతమునకు చేరుకొని పెద్దపులి యొక్క కదలిక విషయమై సమాచారము సేకరణ కొరకు ప్రయత్నించుచున్నారు. దారపల్లి, కొండపల్లి, బాపన్నదార, బురదకోట, వంతాడ, లింగంపర్తి,భద్రవరం, సిరిపురం, ఎర్రవరం, కొండతిమ్మాపురం, పొదురుపాక, పాండవులపాలెం, తాడువాయి, పెద్దమల్లాపురం, వేళంగి, అనుమర్తి, ఆవెల్తి మరియు ఒండ్రేగుల గ్రామాల ను అనుకోని వున్న అటవి ప్రాంతమునకు పెద్దపులి సంచరించు అవకాశము వున్నందున సమీప గ్రామ ప్రజలను అప్రమత్తం చేసి వారు పశు వులను సమీప అడవి లోనికి పంపించవద్దని మరియు గ్రామ ప్రజలు గుంపులుగా తిరగవలెనని, ఎవ్వరూ కూడా ఒంటరిగా సంచరించవద్దని కరపత్రాలు పంచడమైనది. అదే విధంగా మండల తహశల్దారులు, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రత్తిపాడు పోలీసు స్టేషన్ వారికి సమాచారము ఇవ్వడం జరిగినది.

కూటమి పార్టీల ఐక్యత చాటాలి

– కుడా చైర్మన్ తుమ్మల బాబు

పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ : కూటమి పార్టీల ఐక్యత చాటాలని, రానున్న సాగునీటి సంఘాల ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థులు గెలిచేందుకు కృషి చేయాలని, జనసేన జిల్లా అధ్యక్షులు, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)పేర్కొన్నారు సోమవారం పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు,కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించి, సాగునీటి సంఘాల ఎన్నికలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్త లు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Kakinada Municipal Corporation

'e' Procurement Notification

Roc. No. 4115/2024/E4, **Dt : 09-12-2024**

Tenders invited through ap e procurement platform for 04 works with an estimated contract value of **Rs.6,43,500/-** from the eligible contractors in the following manner.

Four Works for an amount of Rs.6,43,500/-

Last date and time for downloading bid documents : 13.12.2024 upto 02:00 PM

Last date and time for submission of bids : 13.12.2024 upto 02:30 PM

Tender inviting Authority :
Commissioner, Municipal Corporation, Kakinada.
Mail : kkd_mplcorp@yahoo.com
Call Centre Phone : 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in

Yours faithfully,
Sd/- **Bhawna, I.A.S.,**
Commissioner,
Municipal Corporation, Kakinada

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కంద పండించే రైతులు యాజమాన్య పద్ధతులు అనుసరించి ఆశించిన దిగుబడులు సాధించవచ్చు అని తిరువనంతపురం కేంద్రీయ దుంప పంట పరిశోధన స్థానం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్‌లు జగన్నాథం, ప్రకాష్, మమత లు సూచించారు. ఉచ్చిలి గ్రామంలో సోమవారం రైతు సదస్సు నిర్వహించి కంద సాగు పై సూచనలు అందించారు. దుంప నాటేటప్పుడు విత్తన శుద్ధి గావించి నాటితే తెగుళ్లు కు దూరంగా ఉండొచ్చు అని అన్నారు. కంద సాగు చేసిన తొలి దశలో అధిక వర్షాలు కారణంగా నీరు నిలబడి దెబ్బతింటే ఆ నీటిని తొలగించి పొటాషియం నైట్రేట్ ఐదు గ్రాములు ఒక లీటర్ నీటితో కలిపి వారంలో మూడు నాలుగు సార్లు పిచికారి చేయాలన్నారు. చేసినప్పుడు విత్తనం కోసం దుంప నిలవ చేసేటప్పుడు దుంప కళ్ళు భాగం పైకి ఉండేటట్టు పరిచి గాలి వెలుతురు తగిలే ప్రదేశంలో చెట్ల కింద ఉంచి భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు భూపతి రాజు, సూర్య సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులలో 800 లీ. బెల్లపు ఊట ధ్వంసం- 11 మద్యం సీసాలు స్వాధీనం

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని జగ్గంపేట మండలంలోని మామిడాడ గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీ.బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, అలాగే జగ్గంపేట గ్రామంలో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి, అతని వద్ద నుండి 11మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

– అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

పెదపూడి,మేజర్న్యూస్ : పాఠశాల, కళాశాలల్లో నాణ్యమైన చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. పెదపూడి మండలం గొల్లలమామిడాడలో డి ఆర్ కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజీ వాలీబాల్ టోర్నమెంట్ యూనివర్సిటీ టీం సెలక్షన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. సభాధ్యక్షులు డిఆర్ కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ సబ్బెళ్ల శివన్నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సెలక్షన్స్‌ను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జాతీయ పతాకాన్నినల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలో నుండి విచ్చేసిన వాలీబాల్ పురుషుల జట్లు మార్చి ఫస్ట్ నిర్వహించి ఎమ్మెల్యేకు గౌరవ వందనాన్ని అందజేశారు. ఎమ్మెల్యే వాలీబాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ ప్రకటించి గాలిలోనికి బెలూన్సును ఎగురవేశారు. ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ

విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం కోసం క్రీడలు ఎంతోగానో దోహదం పడతాయన్నారు. ప్రతి ఒక్క పాఠశాల, కళాశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని దానికి తగిన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం ద్వారా అందజేయనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో క్రీడలకు అధికంగా నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. డిఆర్‌కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ శివన్నారాయణ రెడ్డి విన్నపం మేరకు జాతీయ కబడ్డి మరియు వాలీబాల్ పోటీలను గొల్లలమామిడాడకుతీసుకురావడానికి కృషి చేయడంతో పాటు, బిక్కవోలు మరియు గొల్లలమామిడాడ ను టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.గ్రామంలోని పార్టీలకు,కులమతాలకు అతీతంగా గొల్లల మామిడాడ అభివృద్ధికి విలువైన సలహాలను అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఫౌండర్ డి ఆర్ కే రెడ్డి, కరస్పాండెంట్ ద్వారంపూడి వివేకానంద రెడ్డి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ టి.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వెంకట్రావు, యూనివర్సిటీ అబ్జర్వర్ సత్యనారాయణ, కమిటీ మెంబర్స్ పవన్ కుమార్ రాజు, అనిల్ కూటమి నాయకులు తమలంపూడి శివరామరెడ్డి, ఆర్.నాగు, పీడీలు వై.బంగారురాజు,హాకీ కోచ్ రవిరాజు, ఎం.ధనరాజ్, ద్వారంపూడి యువ రాజారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో నటులు శుభలేఖ సుధాకర్

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామివారిని సోమవారం సినీ నటులు శుభలేఖ సుధాకర్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. వీరికి డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

మిర్తిపాటిని పరామర్శించిన బెజవాడ

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్ మిర్తిపాటి శ్రీనివాస్ అత్తయ్య వంకా హైమావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తిమ్మాపురం అవంతి నగర్‌లో నివాసంఉంటున్న మిర్తి పాటి కుటుంబ సభ్యులను, వంకా హైమావతి కుమార్తె శ్రీదేవి లను సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, జర్నలిస్ట్ బిందాన సురేష్, కాల నీ వాసులు గొట్టిముక్కల వెంకట రామరాజు, వెలుగు బంట్ల విజ య్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెజవాడ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పుడు కూడా ఆమె మంచికి మారుపేరుగా నిలిచి అందరి మన్ననలు ఆమె పొందారని, అలాంటి మంచి మనిషి మాతృమూర్తి హైమావతి అని అన్నారు.

అనపర్తిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

అనపర్తి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను అనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో బిక్కవోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో పేదలకు ఆహార ప్యాకెట్లు. రోగులకు పాలు పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ నాటి ప్రధాని రాజీవ్ గాంధీ ఆకస్మిక మరణంతో కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీ సమర్థవంతంగా నిర్వహించారని, దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో మంచి రోజులు వస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్య మని చైతన్య రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. పెదపూడి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి రెడ్డి.కాంగ్రెస్ నాయకులు లావరాజు . పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ ట్రినిటి హాస్పిటల్,మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్ రిక్కి గూటం, డాక్టర్ సుభద్ర పేర్కొన్నారు. కాకినాడ ట్రినిటి హాస్పిటల్, మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో 12 రోజులపాటు వివిధ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ట్రినిటి హాస్పటల్ డైరెక్టర్ బ్రదర్ జాన్ రిక్కి గూటం, డాక్టర్ సుభద్ర పేర్కొన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండల చీడగ గ్రామంలో గల బైబిల్ మిషన్ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తూరంగి సెంట్ మార్క్స్నూర్, మూలపేట, ఉప్పాడ మూలపేట గ్రామం, అమలాపురం సెయింట్, అమలాపురం సెంట్ లూథరన్ చర్చి, జిల్లా ఎస్పీ కార్యాలయం, నర్సీపట్నంతో పాటు పలు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హాసిని డెంటల్ క్లినిక్, దృష్టి కంటి ఆస్పత్రిలో పేద ప్రజలకు దంత, కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినిచేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మై రామచంద్ర, కంటి వైద్య నిపుణులు మాధురి, డాక్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తొలిసారిగా యూనివర్సిటీలో అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు

– బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ వై.శ్రీనివాసరావు

రాజానగరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కం యూనివర్సిటీ జట్టు ఎంపికలు ఈనెల 13 14 తేదీల్లో రాజమహేంద్రవరంలోని యూనివర్సిటీ క్యాంపస్ లో నిర్వహిస్తున్నామని ఉపకులపతి ప్రొఫెసర్ వైస్ శ్రీనివాసరావు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ జి సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ చరిత్రలో తొలిసారిగా ఈ పోటీలను క్యాంపస్‌లో నిర్వహించడం అభినందనీ యమని అన్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ టోర్నమెంట్ ఉభయ గోదావరి జిల్లాలోని కళాశాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు 30 మంది జడ్జెస్ పాల్గొన్న ఉన్నారని పేర్కొన్నారు. రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ వంటి మూడు విభాగాల్లో మొత్తం 24 ఈవెంట్స్‌లో పురుషులు మహిళలకు ఈ పోటీలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్ డా.కొండ్రు సుబ్బారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ చొల్లంగి వెంకట సుబ్రహ్మణ్యం కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పర్మినెంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ ధర్నా

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు డిసెంబర్ 9వ తేదీన అవుట్సోర్సింగ్ కార్మికుల జీతాల పెంపు మరియు పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపుకై గత ప్రభుత్వంలో అంగీకరించిన మినిట్స్ ను తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న సరెండర్ లీవులు ఎన్కేస్ మెంట్ విడుదల చేయాలని మరియు స్థానికంగా రామచంద్రపురం మున్సిపాలిటీలో సమస్యలను వివరిస్తూ పుష్ కార్డులు పూర్తిగా దెబ్బతినడం వలన కొత్త పుష్ కార్డులు కేటాయించాలని మరియు రోజువారి హాజరు సచివాలయాలు వద్ద కాకుండా ఇన్స్పెక్టర్ సమక్షంలో తీసుకోవాలని, పై విషయాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. సమస్యలపై స్పందించి కమిషనర్ వెంటనే అమలు జరిగే లాగా చూస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండి సత్యనారాయణ, సెక్రటరీ గొర్రుపతి రాజు, పెద్దిరెడ్డి రాము ఏఐటీయూసీ నాయకులు, మాచరరావు, సంపర సుధా, ముత్యాల సుజాత, వడ్డాది రాజు, దివిలి రవి, గూడుపు నూకరాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేయాలి

– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం,మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత శాఖల ఇంజనీర్లను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాల్లో గిరిజన సంక్షేమశాఖ, గృహ నిర్మాణ శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఏపీ ఈపీడీసీఎల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, స్పెషల్ మైనర్ ఇరిగేషన్‌శాఖ తదితర ఇంజనీర్ విభాగాల ఇంజనీర్లతో ఇంజనీరింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ మారుమూల గ్రామాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆయన అన్నారు.మారుమూల గ్రామాలలో స్పెషల్ మైనర్ ఇరిగేషన్ ద్వారా ప్రారంభించిన చెక్‌డాం పనులు పూర్తిచేయాలన్నారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా ప్రారంభించిన రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. గిరిజన సంక్షేమశాఖ ఇంజనీర్ విభాగం ద్వారా చేపట్టిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఏజెన్సీలో నిరుపేద గిరిజనులకు మంజూరైన గృహాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఒక్కొక్క ఇంజనీరింగ్ విభాగం ద్వారా ఎన్ని పనులు మంజూరు అయినవి ఎన్ని పనులు ప్రారంభించినది, ఎన్ని పనులు పూర్తి చేసినది అదేవిధంగా ఇంకా ఎన్ని పనులకు టెండర్లు పిలవలసి ఉన్నది ఒక్కొక్క ఇంజనీర్ విభాగాల ఇంజనీర్లను ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఈఈ గాబ్రియేలు, డిఇలు సాయి సతీష్, చైతన్య, మల్లికార్జున రావు, దివాకర్, పి.వెంకటరమణ, నాగరాజు, ఏఈలు శ్రీనివాసరావు, వంశీ, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సనాతన ధర్మాన్ని వాడ వాడలా ప్రచారం చేయడమే యాత్ర ఉదేశ్యం

– మంగల్ కుమార్ శర్మ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని గ్రామ గ్రామాన్న వాడ వాడలా ప్రచారం చేస్తూ అమ్మవారి యొక్క దీక్ష ఆవశ్యకతను యాత్ర ద్వారా అందరిలో భక్తిని పెంపొందించడమే ముఖ్యఉదేశ్యమని వైదిక కమిటీ సభ్యులు మంగల్ కుమార్ శర్మ అన్నారు. శ్రీ దుర్గ మల్లేశ్వరి స్వామి ప్రచార రథం ఇంద్రకేలాద్రి విజయవాడ నుండి గ్రామ గ్రామాన్న గ్రామోత్సవం నిర్వహించుకుంటూ సోమవారం ఉదయం రాజవొమ్మంగి చేరుకుంది. స్థానిక అల్లూరు జంక్షన్ లో పోలీస్ స్టేషన్ ఎదురుగా నిలిపిన అమ్మవారి ప్రచార రథానికి భక్తులు నీరాజనం పలికి మహిళలు హారతులు ఇచ్చారు. టెంకాయలు కొట్టిఅమ్మవారిని దర్శించుకొనగా పురోహితులు ఆశీర్వచనాలు ఇచ్చి అమ్మవారి లడ్డు ప్రసాదం,కుంకుమను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మంగల్ కుమార్ శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కార్తీకమాసంలో దీక్షలు వహించే భవాని భక్తులు దీక్షా సందర్భంగా హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి ఈవో రామారావు ఆధ్వర్యంలో అమ్మవారిరథోత్సవం యాత్ర డిసెంబర్ 6న విజయవాడలో బయలుదేరితణుకు, మడికి నుండిఏలేశ్వరం మీదుగా మన్యం జిల్లాల మారుమూల ప్రాంతాలుకిమ్మూరు,తూర్పు లక్ష్మీపురం, జె అన్నవరం, చికిలింత, దుర్గా నగర్, వణకరాయి, జడ్డంగి మీదుగారాజవొమ్మంగి చేరుకోవడం జరిగిందన్నారు.రాజవొమ్మంగి తో పాటు అన్ని గ్రామాల్లోభక్తుల నుండి విశేష స్పందన లభించిందన్నారు. అనంతరం కృష్ణ దేవి పేట, చింతపల్లి, పాడేరు మీదుగా విజయనగరం జిల్లా,శ్రీకాకుళం జిల్లా లో శ్రీముఖలింగం వద్ద అమ్మవారి ప్రచార రథయాత్ర ముగిస్తుందన్నారు. జై భవాని, జై జై భవానిఅంటూ నినాదాలు చేశారు. వైదిక కమిటీ సభ్యులు ప్రధాన పురోహితులు ఉప్పల మురళీధర్ శర్మ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కాళ్లకూరి రాంబాబు, తోట సూరిబాబు, స్థానికశివాలయం పురోహితులు కృష్ణ శర్మ,తుపాటి వీర్రాజు, పోస్టల్ బాబు, బి వి ఎస్ ఎన్ గుప్తా, అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఉన్నారు.

సాయుధ దళాల పతాక నిధికి సహకరించాలి - ఫ్లాగ్ డే విరాళాలు విరివిగా ఇవ్వండి

– క్యూ ఆర్ కోడ్ స్కాన్ చెయ్యండి.. పే చెయ్యండి
– పీజీఆర్ఎస్ వేదిక గా కలక్టరేట్ నోటీసు బోర్డ్‌లో క్యూ ఆర్ కోడ్ ప్రదర్శన
– సాయుధ దళాల సేవలను గౌరవిద్దాం – దేశ రక్షణలో సాయుధ దళాల పాత్ర వెలకట్టలేనిది
– జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరిం చుకుని ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లాగ్ డే నిధికి ప్రతీ ఒక్కరూ తమ వంతుగా, అదే విధంగా విరాళాలు సేకరించి జమ చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జిల్లా ప్రజలకి, ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థినీ విద్యార్థులకు పిలుపు ఇచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా శనివారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లాగ్ డే నిధికి విరాళ సేకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో సాయుధ దళాల పాత్ర వెలకట్టలేనిదన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన సైనికులను స్మరించుకునేందుకు ప్రతీ ఏటా డిసెంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే నిర్వహించుకుంటున్నా మన్నారు. ఫ్లాగ్ డే నిధికి విరాళాలను డిజిటల్ చెల్లింపులు ద్వారా జరపాలని కోరారు. కలక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి తమవంతు విరాళాలు అందచేయాలని కోరారు. దేశ భద్రతా కోసం పనిచేస్తున్న సైనిక కుటుంబాలకు, అటువంటి త్యాగధనుల కుటుంబాలలో వారి పిల్లల స్కాలర్ షిప్స్, ఆడపిల్లలకు వివాహాలు మొదలైన కార్యక్రమాల కొరకు ఫ్లాగ్ డే ఫండ్ ద్వారా సేకరించిన నిధులు ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా మన సైనికులు దేశం సరిహద్దులలో పనిచేసిన ఉత్సాహంతో అదే స్ఫూర్తితో దేశంలో వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తమ అమూల్యమైన సహాయ సహకారాలు స్వచ్ఛందంగా అందచేస్తుంటారన్నారు. అటువంటి సైనికులు మాజీ సైనికుల సంక్షేమం పట్ల ఉద్దేశించిన ఫ్లాక్ డే నిధికి మన వంతు సహకారం అందించడం పౌరులుగా మన కనీస బాధ్యత అని పేర్కొన్నారు. ఈ దృష్ట్యా జిల్లాలో గల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, అధికారులు ఫ్లాగ్ డే ఫండుకు విరివిగా చందాలు ఇచ్చి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు,జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం వారి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా పరిషత్ శాఖ, కాకినాడ బ్రాంచ్ లోని ఖాతా సంఖ్య 62064060623 ఐఎఫ్ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0020974 నేరుగా జమ చేయవచ్చునని జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ డా. సత్యప్రసాద్ తెలియచేశారు. బ్యాంక్ అకౌంట్ కు చెందిన క్యూఆర్ కోడ్ ప్రదర్శించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె సత్య ప్రసాద్, సూపరింటెండెంట్ జి. చిన్న వెంకటరావు, జిల్లా మాజీ సైనికుల సంక్షేమ అసోసియేషన్ ప్రతినిధులు జి. చంద్రశేఖర్, ఎమ్. నాగేశ్వర రావు, అది శేషు, ఇజ్రాయిల్, ఏ. నాగేశ్వర రావు, బాలాజి, పలువురు ఎస్ సి సి విద్యార్థినులు పాల్గొన్నారు.

హింధువుగానే జీవిద్దాం... హిందూ ధర్మాన్ని రక్షిద్దాం

– హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర అధ్యక్షులు చేదులూరి గవరయ్య
– అవంతి నగర్ కాలనీ హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో గవరయ్యను సత్కరించిన అవంతి నగర్ కాలనీ హిందూ ధర్మ రక్షా సమితి

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : హిందువుగానే జీవిద్దాం హిందూ ధర్మాన్ని రక్షిద్దాం అని హిందూ ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ ఆర్ఎస్ఎస్ నాయకులు చేదులూరి గవరయ్య అన్నారు. స్థానిక తిమ్మాపురం గ్రామం శివారు అవంతి నగర్ కాలనీలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి సమావేశం జర్నలిస్టు బిందాన సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గవరయ్య, వార్డ్ మెంబర్ పోలిశెట్టి రమణి వీరబాబు, హిందూధర్మ రక్షా సమితి రాష్ట్ర మహిళవిభాగం కార్యదర్శి జీలకర్ర రాణి, కర్రి వేరవెంకట్ లక్ష్మి, కాలనీ పెద్దలు పాలపర్తి రాజు, వినాయక రియల్ ఎస్టేట్ అధినేత లోవ ప్రసాద్ రాజు, కాంట్రాక్టర్ భోగి రెడ్డి సత్యనారాయణ తదితరులు విచ్చేసి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సనాతన ధర్మాన్ని, హైందవ సంప్రదాయాన్ని గౌరవిస్తామన్నారు. త్వరలో కమిటీలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గొట్టముక్కల వెంకటరామ రాజు,శివ, వెలుగుబంట్ల విజయ్ కుమార్, దొరబాబు, రామచంద్రరావు, న్యాయవాదులు చేదులూరి శివ కేశవరావు, చేదులూరి సాయి సుధ, కూన వరలక్ష్మి, అవంతి, మారుతీ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు 8 ద్విచక్ర వాహనాలు బహిరంగ వేలం

– ఎస్సై మౌనిక

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకు 8 ద్విచక్ర వాహనా లకు జిల్లా పోలీస్ ఉన్నతాధి కారుల ఆదే శాల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తు న్నట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశక్తి గల వ్యక్తులు ఎవరైనా నిర్ణీత రుసుం చెల్లించి ఈ బహిరంగ వేలంలో పాల్గొనవచ్చునని ఎస్సై వి.మౌనిక తెలిపారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

– డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : డయల్ యువర్ కమిషనర్, ప్రజా వ్యతిరేక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఆరుగురు డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా ప